నేడు ఈడీ ముందుకు హైదరాబాద్ డీఆర్ఓ

42 ఎకరాల ప్రభుత్వ భూమి బదలాయింపుపై ప్రశ్నించనున్న ఈడీ

సిటీబ్యూరో, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ డీఆర్ఓ వెంకటాచారిని గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారించనున్నది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, నాగారం గ్రామంలోని 42 ఎకరాల ప్రభుత్వ భూములను అక్రమంగా బదలాయించిన వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఈడీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే రంగారెడ్డి పూర్వపు కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను విచారించింది. ఈ భూ బదలాయింపు జరిగిన సమయంలో కందుకూరు ఆర్డీఓగా పనిచేసి.. ప్రస్తుతం హైదరాబాద్ డీఆర్ఓగా ఉన్న వెంకటాచారిని సైతం విచారించేందుకు సిద్ధమైంది. గురువారం బషీర్‌బాగ్‌లోని తమ కార్యాలయానికి రావాలని ఈడీ సమన్లు జారీ చేసింది. భూ బదలాయింపు కోసం జరిగిన నోట్‌ఫైళ్లపై ఆయనను ప్రశ్నించనున్నారు.

చెక్‌మేట్ సంస్థ చీటింగ్ కేసులో ఇద్దరి అరెస్ట్

పరారీలో మరికొందరు నిందితులు

బంజారాహిల్స్, నవంబర్ 6: వివిధ కళాశాలల్లో సీట్లు, ఉద్యోగాలు అంటూ మాయమాటలు చెప్పి లక్షలాది రూపాయలు వసూలు చేసి నిండా ముంచిన శ్రీనగర్ కాలనీలోని చెక్‌మేట్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ వ్యవహారంలో ఇద్దరు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. బీకేగూడ ప్రాంతానికి చెందిన రోహిత్ అలియాస్ చిన్ను, అమీర్‌పేట ప్రాంతానికి చెందిన భవానీశంకర్(32), తదితరులు శాలివాహననగర్‌లో చెక్‌మేట్ పేరుతో బోగస్ సంస్థను ఏర్పాటు చేసి, వందలాది మందిని బురిడీ కొట్టించిన సంగతి తెలిసిందే. బాధితులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు దర్యాప్తు చేపట్టారు. గోకరాజు రంగరాజు ఇంజినీరింగ్ కళాశాలలో మేనేజ్‌మెంట్ కోటా కింద ఇంజినీరింగ్ సీటు ఇప్పిస్తామంటూ రంగారెడ్డి నగర్‌కు చెందిన పరశురాం వద్ద నుంచి రూ.12 లక్షలు తీసుకున్న వ్యవహారంలో ప్రధాన నిందితుడు రోహిత్, భవానీశంకర్, అచ్యుత్ సాయిరాం చౌదరితో సహా ఆరుగురిని నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదు చేశారు. భవానీశంకర్, అచ్యుత్ సాయిరాం చౌదరిని అరెస్ట్ చేశారు. కాగా, భవానీశంకర్ సనత్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలకు అనుచరుడిగా ఉన్నట్టు తెలిసింది. మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారు.

సైబర్‌నేరాలు కట్టడి చేద్దాం: మంత్రి శ్రీధర్‌బాబు

సిటీబ్యూరో, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ): దేశ వ్యాప్తంగా ప్రతిరోజు ఏడు వేల సైబర్‌కేసులు నమోదవుతున్నాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు తెలిపారు. నగర పోలీసులు, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా బుధవారం సోమాజిగూడలోని ఓ హోటల్‌లో నిర్వహించిన హైదరాబాద్ మాన్యువల్ సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమ్మిట్– 2024 (హాక్ 2.0)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. సైబర్‌నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నారని, ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా బాధితులు కోల్పోయిన సొమ్ములో రూ. 137 కోట్లు తిరిగి తీసుకురాగలిగామన్నారు. సైబర్ సెక్యూరిటీ అనేది ప్రభుత్వం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన అంశం మాత్రమే కాదని, ప్రతి ఒక్కరికీ సైబర్ సెక్యూరిటీపై అవగాహన ఉండాలన్నారు. శారీరక శుభ్రత మాదిరిగానే డిజిటల్ హైజీన్ అత్యంత కీలకమని, ప్రజలు భద్రంగా ఉండటానికి టెక్నాలజీని వినియోగించాలన్నదే మన లక్ష్యమన్నారు. సైబర్‌దాడుల ముప్పు పెరుగుతున్నదని, దేశంలో ప్రతి రోజు ఏడు వేల సైబర్ క్రైమ్ కేసులు నమోదవుతున్నాయని, సైబర్‌నేరగాళ్లు చేసే విధ్వంసాలను అడ్డుకోవాలన్నారు. సైబర్‌నేరాల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నదన్నారు.

త్వరలో 'ఐయాం రెడీ' ప్రారంభం: సీపీ సీవీ ఆనంద్

సైబర్‌నేరాలు పెరుగుతున్నాయని, గతేడాది ఆర్థిక నేరాలు 11 శాతం, మహిళా సంబంధిత నేరాలు 4 శాతం పెరుగగా, సైబర్ నేరాలు మాత్రం 24 శాతం పెరిగాయని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. సైబర్‌క్రైమ్ అనేది పెద్ద ముప్పుగా మారిందని, ఇటీవల పోలీసు వెబ్‌సైట్లు కూడా హ్యాక్ అయ్యాయన్నారు. ఇంతకాలం పోలీసులు తుపాకులు, లాఠీలు తమ వద్ద ఉంచుకునే వారని, నేడు సెల్‌ఫోన్లు అట్టిపెట్టుకోవాల్సి వస్తున్నదని, ఈ స్మార్ట్ ఫోన్ల వల్ల సైబర్‌దాడుల ముప్పు పెరిగిందన్నారు. కొన్నాళ్లకు తిరిగి పాత పద్ధతుల్లో డబ్బా ఫోన్లు వాడే రోజు వస్తుందన్నారు. సైబర్‌నేరాలపై అవగాహన కల్పించడానికి 'ఐయాం రెడీ' అనే క్యాంపెయినింగ్ చేపడుతున్నట్లు వెల్లడించారు. సినీ నటుడు అడవి శేషు మాట్లాడుతూ.. సైబర్‌నేరాల ముప్పు ఉన్నప్పటికీ చాలా మంది బలహీనమైన పాస్‌వర్డ్స్ వాడుతున్నారని తెలిపారు. వ్యక్తిగత అంశాలతో పాటు ఐటీ రంగంలోని అడ్మిన్లు కూడా తేలికైన పాస్‌వర్డ్‌లు.. అది కూడా అడ్మిన్ అనే పాస్‌వర్డ్ వాడుతున్నారన్నారు. యూపీఐ యాప్స్‌తో లింకున్న ఖాతాల్లో తక్కువ మొత్తంలో నగదు ఉండేలా చూసుకోవాలని సూచించారు.

డబ్బు కోసం.. ప్రేమించినట్టు నటించి..

బంజారాహిల్స్, నవంబర్ 6: ప్రేమిస్తున్నానని యువతిని నమ్మించి లక్షలాది రూపాయలు వసూలు చేసి ముఖం చాటేస్తున్న వ్యక్తిపై ఫిలింనగర్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేట వినోబానగర్‌లో ఉంటున్న యువతి (26) ప్రైవేటు ఉద్యోగి. రెండేండ్ల కిందట ఆమెకు బోడుప్పల్ నివాసి విష్ణుతో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత వారిద్దరూ ప్రేమలో పడ్డారు. పెళ్లి చేసుకుంటానంటూ యువతితో పాటు ఆమె కుటుంబ సభ్యులను కలిసి ఒప్పించాడు. ఉద్యోగం పేరుతో యువతి వద్ద నుంచి రూ.14లక్షల వరకు తీసుకున్నాడు. డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరడంతో రూ.4లక్షలు ఇచ్చాడు. అప్పటి నుంచి ఆమెను పట్టించుకోవడం మానేశాడు. అతడి ఇంటికి వెళ్లి వాకబు చేయగా.. డబ్బు కోసమే అతడు ప్రేమ పేరుతో నటించాడని గుర్తించిన యువతి.. తీసుకున్న డబ్బులు ఇవ్వాలని కోరింది. డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితురాలు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పార్కింగ్ విషయంలో వివాదం.. కేసు

బంజారాహిల్స్: బైక్ పార్కింగ్ విషయంలో తలెత్తిన వివాదంలో ఓ మహిళా కానిస్టేబుల్‌తో పాటు ఆమె సోదరుడిపై దాడికి పాల్పడటంతో పాటు అసభ్యకరంగా దూషించారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. సైబర్ సెక్యూరిటీ విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జహూరా ఫర్వీన్ తన సోదరుడు మహ్మద్ అశ్వక్ అలీతో కలిసి రెండు నెలల కిందట బంజారాహిల్స్ రోడ్‌నం. 12లోని సయ్యద్‌నగర్‌లో ఉన్న ఓ ఇంట్లో అద్దెకు దిగారు. ఈ నెల 2న ఆమె సోదరుడు అశ్వక్ అలీ ఇంటికి వచ్చి తన బైక్ పార్క్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. ఇంటి ముందు ఇతరుల సైకిల్ పార్క్ చేసిన విషయాన్ని గుర్తించాడు. సైకిల్‌ను పక్కకు తీయాలని అక్కడున్న వ్యక్తిని కోరగా.. అతడు కొంతమంది స్థానికులతో కలిసి అశ్వక్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జహూరా ఫాతిమా అక్కడకు రాగా.. తీవ్ర పదజాలంతో వారంతా ఆమెను దూషించారు. దీంతో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లడానికి ప్రయత్నించగా.. సుమారు 10 మంది ఆమెను చుట్టుముట్టి అసభ్యకరంగా మాట్లాడారు. ఆమె సోదరుడిపై చేయి చేసుకోవడంతో పాటు అడ్డుకునేందుకు యత్నించిన ఫాతిమా పైకూడా దాడి చేశారు. గాయపడిన ఫాతిమా చికిత్స పొందిన అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

కటకటాల్లోకి కామాంధులు

వెంగళరావునగర్, నవంబర్ 6: మహిళా కూలీపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో కామాంధులను 24 గంటల్లోనే పట్టుకున్న పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. రహ్మత్‌నగర్ డివిజన్ ఓం నగర్‌లో నివాసముండే చందు (25), అజయ్(25), రఫీక్ అలియాస్ ఆరిఫ్(35) పెయింటింగ్ పనులు చేస్తున్నారు. సోమవారం సాయంత్రం హైటెక్ సిటీ జంక్షన్ వద్ద బస్ కోసం వేచి చూస్తున్న కొండాపూర్‌కు చెందిన 50 ఏండ్ల మహిళ (భవన నిర్మాణ కూలీ)ను గమనించారు. బట్టలు ఉతకాలని చెప్పి రూ.500లకు మాట్లాడుకొని.. ఆమెను ఇంటికి తీసుకెళ్లారు. మద్యం మత్తులో ఆ కామాంధులు ముగ్గురూ ఆమెపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం పరారీలో ఉన్న ముగ్గురు నిందితులను గచ్చిబౌలి బయో డైవర్సిటీ వద్ద పోలీసులు అరెస్టు చేశారు.

శిశువు అపహరణకు విఫలయత్నం

కిడ్నాపర్ 9 కేసుల్లో నిందితురాలు

సుల్తాన్‌బజార్, నవంబర్ 6: సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో నవజాత శిశువును అపహరించేందుకు ఓ మహిళ విఫలయత్నం చేసింది. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జాలెం అనురాధ చాకచక్యంగా వ్యవహరించి.. శిశువు కిడ్నాప్‌నకు గురికాకుండా చర్యలు తీసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. మంగళవారం రాత్రి ఆస్పత్రికి వచ్చిన ఓ మహిళ.. తన కూతురు ప్రసవం నిమిత్తం వచ్చినట్టు చెబుతూ దవాఖానలోని వార్డుల్లోకి ప్రవేశించి.. ఓ వార్డులో ఉన్న నవజాత శిశువును అపహరించేందుకు యత్నించింది. అక్కడే ఉన్న శిశువు కుటుంబ సభ్యులు గమనించి సెక్యూరిటీ గార్డులకు, ఎస్‌పీఎఫ్ పోలీసులకు సమాచారమిచ్చారు. వారు ఆ మహిళను ప్రశ్నించి.. ఆమె వద్ద ఉన్న సెల్‌ఫోన్లను తీసుకొని అక్కడి నుంచి పంపించి వేశారు. బుధవారం ఉదయం ఈ ఘటనపై సూపరింటెండెంట్‌కు శిశువు బంధువులు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా.. ఆ మహిళ తన సెల్‌ఫోన్లను తీసుకునేందుకు దవాఖానకు వచ్చింది. అక్కడే విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది గుర్తించి.. సూపరింటెండెంట్‌కు సమాచారమిచ్చారు. ఆమె వెంటనే సుల్తాన్‌బజార్ పోలీసులకు ఫిర్యాదు చేసి.. ఆ మహిళను అప్పగించారు. ఆ మహిళను విచారించిన పోలీసులు.. ఇప్పటికే ఆమెపై తొమ్మిది కేసులు ఉన్నట్టు గుర్తించారు. ఈ ఘటనతో ఆస్పత్రి వైద్యులను, వైద్య సిబ్బందిని సూపరింటెండెంట్ అప్రమత్తం చేశారు. మైక్‌ల సహాయంతో గర్భిణులకు, బాలింతలకు సహాయకులుగా వస్తున్న వారు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బందితోపాటు సెక్యూరిటీ, దవాఖాన ఔట్ పోస్టులో ఉండే ఎస్‌పీఎఫ్ పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. రాత్రి పదకొండు గంటల సమయం వరకు మగ సహాయకులు దవాఖానలో ఉండకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రతి క్షణం సెక్యూరిటీ సిబ్బంది రౌండ్లు వేసి పర్యవేక్షించాలని శానిటేషన్, సెక్యూరిటీ ఇన్‌చార్జి బాలరాజుకు ఆమె సూచించారు. కిడ్నాప్‌నకు యత్నించిన మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

చికిత్స పొందుతూ.. జూనియర్ డాక్టర్ మృతి

కొండాపూర్, నవంబర్ 6 : అనారోగ్యంతో చికిత్స పొందుతూ జూనియర్ డాక్టర్ మృతి చెందిన ఘటన హైటెక్‌సిటీలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చోటు చేసుకుంది. శంకర్‌పల్లికి చెందిన నాగప్రియ (28) మొయినాబాద్‌లోని ఓ దవాఖానలో జూనియర్ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నది. కాగా, అనారోగ్య సమస్యలతో నగరంలోని పలు దవాఖానలలో చికిత్స పొందిన నాగప్రియను మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైటెక్ సిటీలోని ఓ ప్రైవేటు దవాఖానలో ఈ నెల 4వ తేదీన చేర్పించారు. చికిత్స పొందుతూ ఆమె బుధవారం తెల్లవారు జామున మృతి చెందింది. మల్టీపుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా నాగప్రియ మృతి చెందినట్లు దవాఖాన వైద్యులు పేర్కొన్నారు. చికిత్స సమయంలో నాగప్రియను కనీసం చూడనివ్వలేదని, ఫీజు చెల్లించిన అనంతరం మరణించినట్లు వైద్యులు తెలపడం పట్ల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే నాగప్రియ మరణించినట్టు ఆరోపించారు. ఇదిలా ఉండగా.. నాగప్రియ విషమ పరిస్థితుల్లో.. వెంటిలేటర్ సహాయంతోనే దవాఖానలో చేరిందని, ఆమె కుటుంబ సభ్యులకు పరిస్థితిని వివరించినట్లు సదరు దవాఖాన యాజమాన్యం పేర్కొంది.

ఆడుకుంటూ వెళ్లి..

ఖైరతాబాద్, నవంబర్ 6: ఆడుకుంటూ వెళ్లి ఓ పాప బకెట్ నీళ్లలో పడి మృతి చెందింది. ఖైరతాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. డబుల్ బెడ్రూం గృహాలు, బీ బ్లాక్‌లోని 307 ఫ్లాట్ నివాసులు సతీశ్, సుజాత దంపతులకు అద్విత (11 నెలలు) సంతానం. మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు భోజనం చేస్తుండగా, పాప ఆడుకుంటూ బాత్‌రూమ్‌లోకి వెళ్లింది. బకెట్ నిండుగా నీరు ఉండటంతో అందులో తలకిందులుగా పడి మునిగిపోయింది. ఆలస్యంగా గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ దవాఖాన, అటు నుంచి నిలోఫర్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బుధవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రూ.2.30 కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి దహనం

సిటీబ్యూరో, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ): పలు కేసుల్లో పట్టుబడిన రూ.2.30కోట్ల విలువ చేసే డ్రగ్స్‌తో పాటు 848 కిలోల గంజాయిని ఆబ్కారీ అధికారులు దహనం చేశారు. ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఆబ్కారీ యూనిట్, ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 43 కేసుల్లో పట్టుబడిన 848 కిలోల గంజాయి, 900 గ్రాముల ఆల్ప్రోజోలం, 600 గ్రాముల క్లోరో హైడ్రేడ్, 70 0గ్రాముల హాష్ ఆయిల్, 3ఎల్ఎస్‌డీ బ్లాట్స్‌టు, 50ఎండీఎంఏ పిల్స్ తదితర మత్తు పదార్థాలను యాదాద్రి– భువనగిరి తొక్కాపూర్ గ్రామంలో ఉన్న హోమ్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ బయోకెమికల్ కంపెనీలో దహనం చేశారు. రంగారెడ్డి జిల్లా డీసీ దశరథ్ పర్యవేక్షణలో మల్కాగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.నవీన్‌కుమార్, ఘట్‌కేసర్ సీఐ జె.రవి పట్టుబడిన మత్తు పదార్థాలను డిస్పోజల్ చేశారు. ఎక్సైజ్ అధికారులను ఈ సందర్భంగా ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

యూకో బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ) యూకో బ్యాంక్ కూకట్‌పల్లి శాఖ (1906), MIG # 298, రోడ్ నెం. 4. KPHB కాలనీ, హైదరాబాద్ - 500 072.
టెలిఫోన్: 040-23055842/23057842, మొబైల్ నెం.7815894995

బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన

దిగువ తెలిపిన ఓవర్‌డ్యూ/NPA గోల్డ్ రుణ ఖాతాలకు సదరు బ్యాంకుకు తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు 06-12-2024న మ॥ 1.00 గం.కు యూకో బ్యాంక్, కూకట్‌పల్లి శాఖ, హైదరాబాద్ ఆవరణ వద్ద బహిరంగ వేలంలో విక్రయించబడతాయి.

క్ర.సం.	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు	స్థూల బరువు
1	19060610055793	శ్రీ D. పూర్ణ చంద్ర రావు	33.30

ఆసక్తి గల వ్యక్తులు యూకో బ్యాంక్, కూకట్‌పల్లి శాఖ పేరున బయానా రూ. 10,000/- డిడి/నగదు (వాపసు చేయబడును)తో వేలంలో పాల్గొనవచ్చును. ఏకారణాలు తెలియజేయకుండా బ్రాంచి మేనేజర్ వేలంను అనుమతించవచ్చును/తిరస్కరించవచ్చును/వాయిదా వేయవచ్చును/రద్దు చేయవచ్చును. ఇతర నియమనిబంధనల కొరకు సంప్రదించండి బ్రాంచ్ ఫోన్ నెం. 040-23055842/23057842.

తేది: 06-11-2024, ప్రదేశం: హైదరాబాద్. సం/- బ్రాంచ్ మేనేజర్, యూకో బ్యాంక్.

కేనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
ప్యాట్నీ సెంటర్ (13018) శాఖ, నెం.3-5-168/1234, 1వ అంతస్తు, శాంతి టాకీస్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500029

అనుబంధం-10 స్వాధీనతా ప్రకటన
{సెక్షన్ 13(4)} (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (ఇకమీదట సదరు చట్టంగా రిఫర్‌చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం రూ. 1,55,80,570.78/- (ఒక కోటి యాభై ఐదు లక్షల ఎనభై వేల ఐదు వందల డెబ్బై రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా 1. M/s.ERP అగ్రో జనరల్ ఇన్నోవేషన్స్ & ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ 2. శ్రీ రత్నాకర్ పాండు (రుణగ్రహీత మరియు తనఖాదారు), 3. శ్రీమతి రెబెక్కా రత్నాకర్ పాండు (రుణగ్రహీత మరియు తనఖాదారు) వారిని కోరుతూ 20-08-2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 మరియు 9తో చదువబడు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు 06 నవంబర్ 2024న స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు రూ. 1,61,14,644.71/- (ఒక కోటి అరవై ఒక్క లక్షల పద్నాలుగు వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ మరియు ఇతర పీనల్ చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ 8లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

ఆస్తి–1: సర్వే నెం.114లో శివాజినగర్, ఇండస్ట్రియల్ పార్క్ LED పార్క్ వద్ద 4075.00 చ.మీటర్లు విస్తీర్ణం, ఇండస్ట్రియల్ ప్లాట్ నెం.L17 యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.L16, దక్షిణం: ప్లాట్ నెం.L18, తూర్పు: ఆస్తి 7.31 చ.అ.(24.00 మీటర్లు) వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.L24.

ఆస్తి–2: PTI No.11709000953 ప్రేమ్‌నగర్ కాలనీ, సైనిక్‌పురి పోస్ట్–నేరేడ్‌మెట్ గ్రామం, GHMC మల్కాజ్గిరి సర్కిల్ మరియు మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధి వద్ద గల సర్వే నం.237లో 1315.87 చ.అ. ఆర్‌సిసి బిల్డప్ ఏరియాతో 300 చ.గజాలు లేదా 250 చ.మీటర్లు విస్తీర్ణం, ప్లాట్ నెం.16పై నెం.35–33/2 (35–33/1) కలిగిన నివాస ఇల్లు యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.17, తూర్పు: రోడ్, పడమర: ప్లాట్ నెం.12.

తేది: 06-11-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/– అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్, # 5-2-183/184, మోతి స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్-500003

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాఫ్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబాయి-400708. నమోదిత కార్యాలయం: "త్రిసూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన

PCR000805023229 & ECR000805314440లో 1. M/s. కొంపాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, 2. శ్రీ కె. సంతోష్ రెడ్డి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో రూ. 6,92,66,975/- (అరు కోట్ల తొంబై రెండు లక్షల అరవై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)ను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధికృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఏవి ఉంటే అవి" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికపై 05-11-2024న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అవసరమైన వివరాల కొరకు జతచేసిన వేలం షెడ్యూల్‌ను చూడగలరు:

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవైనా వుంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ. 4,66,00,000/- (నాలుగు కోట్ల అరవై ఆరు లక్షల రూపాయలు మాత్రమే)
బయానా (రూ.లో)	రూ. 46,60,000/- (నలభై ఆరు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున సికింద్రాబాద్ వద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు మాత్రమే)
బయానాతో బిడ్లు/టెండరు దాఖలుకు ఆఖరి తేది, సమయం మరియు ప్రదేశం	శ్రీ PLV ఆచారి గారికి అడ్రస్ చేసి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్ - RAC, # 5-2-183/184, 3వ అంతస్తు, మోతి స్క్వేర్, రాజిగంజ్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003 వద్ద 10